నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం నవంబర్ 06. 2024 www.navatelangana.com

కొత్త మెను అమలు చేయండి

- కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, కురుమయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ఎస్సీ, ఎస్టీ,బీసీ, హాస్టల్స్ లో పెరిగిన మెస్ చార్జీలకు అనుగుణంగా, విద్యార్థుల మెనూ మార్చి, కొత్త అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు కురుమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెరిగి పది రోజులు కావస్తుందన్నారు. కానీ జిల్లాలో ఏ హాస్టల్లో కొత్త మెనూ తయారు చేయలేదన్నారు.విద్యార్థులకు పాత పద్ధతిలోనే అమలు చేయడం సరైనది కాదన్నారు. విద్యార్థులు పెంచాలని కేవీపీఎస్ విద్యార్థి సంఘాలు చేసిన పోరాట ఫలితంగా పెరియాయని తెలిపారు. హాస్టల్లో వారంలో విద్యార్థులకు ఉదయం పూట, ఉప్మా పులిహోర కిచిడి, పెట్టాలి ఉన్న అమలు కావడం లేదన్నారు. గుడ్డు అరటిపండ్లు ఎక్కువ ఇచ్చి,మెనూలో మార్పు రాకపోతే విద్యార్థులకు న్యాయమైన భోజనం ఎక్కడ అందుతుందని అన్నారు.అధికారులు హాస్టల్స్ విజిట్ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

మాలల ఐక్యత కోసమే పోరాటం

- జిల్లా కో కన్వీనర్ పట్నం బంగారు మాల

నవతెలంగాణ- మిడ్జిల్



మాలల ఐక్యత కోసం వారి సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బంగారు అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్యం నాయకుల సమావేశం అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్ గా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ మంత్రి నరసింహయ్య మరియు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కమిటీ కన్వీనర్ జి చెన్నయ్య కరణం కిషన్ లక్ష్మణ్ గోపాల్ యాదయ్య కన్వీనర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.నాకు బాధ్యతలు ఇచ్చిన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోకన్వీనర్ గా నాపై నమ్మకం పెట్టి బాధ్యతలను అప్పగించారు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇలాంటి పిలుపునిచ్చిన ముందుండి పోరాడుతానని మాలల సమస్యల పైన మాలల అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతాను తెలిపారు.

సమస్యల వలయంలో డబుల్ బెడ్ రూంలు

- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే అసౌకర్యాలే
- ఇబ్బందులు పడుతున్న గృహనివాసులు



నవతెలంగాణ-బాలానగర్
నిరుపేద ప్రజల కోసం గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములు అసౌకర్యాలతో దర్శనమిస్తున్నాయని గౌతాపూర్ గ్రామస్తులు తెలిపారు. బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించారు. ఇక్కడ విద్యుత్, మరుగుదొడ్లు లేవు. ఇబ్బందులు పడుతున్న గృహనివాసులు గత తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లో గత సంవత్సరం ఎన్నికల కోడ్ వస్తుందని ఆగమేఘాలలో లబ్ధిదారులను ఎంపిక చేశారు.స్థానిక రచకట్ట వద్ద జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.అప్పటి నుంచి ఇప్పటివరకు ఇక ఇబ్బందులు పడుతూ సంసారం సాగిస్తున్నామని గృహనివాసులు తెలిపారు విద్యుత్ మీటర్లు లేకపోవడంతో అక్రమ విద్యుత్ వాడుకుంటున్నారు.అండర్ డ్రైనేజీ లేకపోవటంతో అరకుర వసతుల మధ్య మరుగుదొడ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఒక డబ్బు ఒక డబల్ బెడ్ రూమ్ కు ముగ్గురు కాంట్రాక్టర్లు. ఒకరు డబల్ బెడ్ రూమ్ నిర్మించడం. మరొకరు విద్యుత్ ఏర్పాటు చేయడం. మరొకరు అండర్ డ్రైనేజ్. మరొక కాంట్రాక్టర్ టైల్స్ వేయడం ఇలా ఎవరికి వారే యమునా తీరే అంటూ ఉందన్నారు.ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్‌లు సమస్యలను పరిష్కరించాలని గృహనివాసులు కోరారు.

ఎన్‌టీఆర్‌లో విత్తనాల ప్రదర్శన



నవతెలంగాణ-మహబూబ్ నగర్
ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలలో మంగళవారం వృక్షశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో సీడ్ ఎగ్జిబిషన్ విత్తన ప్రదర్శన ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ విత్తన ప్రదర్శనలు లైఫ్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థినులు వివిధ రకాల ఆహార ధాన్యాలకు సంబంధించిన విత్తనాలు, చిరుధాన్యాల , ఔషధ మొక్కలకు , మసాలా దినుసులకు, డ్రై ఫ్రూట్స్, నట్స్‌కు , పప్పు ధాన్యాలు, లెగూమ్స్, వివిధ పండ్ల మొక్కలకు సంబంధించిన విత్తనాలను ప్రదర్శించారని తెలిపారు.ఆహార భద్రతలో విత్తనాల పాత్ర కీలకమని మారుతున్న జీవన శైలికి అనుగుణంగా వచ్చే వ్యాధులను నివారించడానికి విత్తనాలలో ఉన్న విటమిన్లు, ఖనిజలవనాలు, ఫైబర్ ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మ ,అనురాధ, వృక్ష శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కే సుధీర్, శ్రీవాణి,శ్వేతారాణి , త్రివేణి, సుకీర్తి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో ' కాంగ్రెస్ అధికారం'

నవతెలంగాణ -మిడ్జిల్
మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ అన్నారు. మంగళవారం సభ్యత్వం లో భాగంగా మండలంలోని అయ్య వారి పల్లె, వెలుగోముల గ్రామాలలో రైతులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వాడు మాట్లాడుతూ, కల్లాలు లేక వరి మక్కజొన్న ధాన్యాలు రోడ్లపై రోజుల తరబడి ఆరబెట్టడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగు తున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యా చర్ సాకుతో ఒక బస్తాపై రెండు మూడు కిలోలు అదనంగా జోకి రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.వెంటనే దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య మంత్రి పాలన దివాలా కోర్ ప్రభుత్వంగా కనిపిస్తుందన్నారు. వృద్ధాప్య వికలాంగుల ఆడవాళ్ళ ఒంటరి మహిళల పెన్షన్లు ఇస్తానని మోసపూరిత ప్రభుత్వం వైఫల్యాలను రైతులు ప్రజలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు బాలరాజు గౌడ్ ,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ- నవాబ్ పేట.
మండల పరిధిలోని మరికల్ ఎస్సీ వసతి గృహంలో చదివే విద్యార్థి నంద కుమార్ తప్పిపోయాడని ఆ విద్యార్థి ఆచూకీ కనిపెట్టాలని హాస్టల్ వార్డెన్ నరెందర్ రెడ్డి నవాబ్ పేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సోమవారం ఉదయం 8గంటల ప్రాంతంలో తోటి విద్యార్థులతో కలిసి మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చదువుకునేందుకు పోయాడని సాయంత్రం పాఠశాల నుంచి తోటి విద్యార్థులతో కలిసి రాలేదని ఫిర్యాదులో వార్డెన్ పేర్కొన్నారు. పాఠశాలకు వెళ్లి అడుగగా సోమవారం మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే పాఠశాలలో ఉన్నాడని ఆ తర్వాత కనబడలేదని ఉపాధ్యాయులు విద్యార్థులు తెలిపారు. వార్డెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విద్యార్థి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి



- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల కార్యదర్శి వెంకటపురం హన్మంతు
- ఈ నెల 8,9 తేదీల్లో జడ్చర్లలో 20వ జిల్లా మహాసభలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
జడ్చర్ల లో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ అనుబంధ రంగాల జిల్లా జనరల్ పార్టీ సమావేశం. వి కురు మూర్తి అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి న ల్లవెల్లి కురుమూర్తి మాట్లా డుతూ కార్మిక వర్గం కోసం కష్టజీవుల కోసం నిత్యం పోరాడుతున్నద సీపీఐ(ఎం) అన్నారు. జిల్లా 20వ మహాసభలు జడ్చర్లలో ఈ నెల 8,9 తేదీల్లో జరగనున్నాయని తెలిపారు.ఎనిమిదో తేదీన జరిగే బహిరంగ సభకు సకల కార్మికులు పెద్ద ఎత్తున బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలు తెచ్చిందన్నారు. బీజేపీ ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచడం, కార్మిక వర్గంపై అనేక ఆంక్షలు ,ఇబ్బందులు సృష్టిస్తుందన్నారని ఆరోపించారు.కార్మిక హక్కుల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. కార్మికులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ఎనిమిదో తేదీ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఇందులో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పడాకుల వెంకటయ్య ,కృష్ణయ్య, హమాలీ సంఘం నాయకులు గోనెల ఆంజనేయులు, గోనెల రాజు ,అంజి, గోకర నరసింహులు, మునిసిపల్ నాయకులు ఎర్ర నరసింహులు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అంజమ్మ సిఐటియు జిల్లా నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : జడ్చర్ల పట్టణంలో ఈనెల 8, 9 వ తేదీలలో నిర్వహించనున్న సీపీఐ(ఎం)మహబూబ్ నగర్ జిల్లా 20వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల కార్యదర్శి వెంకటపురం హన్మంతు కోరారు. మంగళవారం మహబూబ్ నగర్ మండలం లోని మచన్ పల్లి గ్రామంలో జిల్లా మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే సీపీఐ(ఎం) జిల్లా మాసభలను జడ్చర్ల పట్టణంలో నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి ఎ రాములు హాజరవుతారని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో పార్టీ చేసిన పోరాటాలు సాధించిన విజయాలు రానున్న కాలంలో ప్రజా సమస్యల పైన చేసే పోరాటాలు భవిష్యత్ కర్తవ్యం రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించి, ఉపాధి హామీపథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ మహాసభలకు కార్మికులు,కర్శకులు, కూలీలు మేధావులు విద్యార్థి యువజనులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి హన్మంతు, మండల నాయ కులు, దున్నఖాదర్, శివలిల,శివ, యాదమ్మ, గోవిందమ్మ,తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు ఛీ కొడుతున్న దొంగలకు పేడాటిస్టుల సపోర్టు

- ప్రజా ప్రభుత్వంలో దోషులకు శిక్షలు తప్పవు
- కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్



నవతెలంగాణ-మహబూబ్ నగర్
గత ప్రభుత్వ పాలనలో వికలాంగుల, పేదలు, పూట గడవని వారికి ప్రభుత్వ భూములను దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకున్న అన్నదమ్ములకు పేడు ఆర్టిస్టుల సపోర్టు చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ పట్టణంలో అధికారం కోల్పోయమని బాధలో ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన తమ్ముడు జైలుకెళ్ళిన పద్ధతి మార్చుకోకపోగా రోజుకొక పేరు ఆర్టిస్టులను తీసుకొచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే పన్నాగం పన్నుతున్నారని వారన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి ఆ పార్టీ నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రికి మద్దతుగా వచ్చి తన స్థాయిని తగ్గించుకున్నారని తెలిపారు. వారి 10 సంవత్సరాల పాలనలు ఈ పట్టణంలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన పోలీస్ స్టేషనుకు తీసుకుపోయి చితక బాదుతూ లైవ్ లో చూస్తూ ఆనందపడ్డ వ్యక్తులని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలు అధికారులు వారి తోటమాలుగా పని చేసిన విషయం జనం అప్పుడే మర్చిపో లేదన్నారు. ప్రవీణ్ కుమార్ అంటే కాంగ్రెస్‌కి ప్రజలకు ఎంతో గౌరవ ముందన్నారు.ఇప్పటికీ గౌరవిస్తు న్నామని ఈ దొంగలకు మద్దతుగా ఇక్కడికి వచ్చి ఈ రాజకీయాల్లో జోక్యం చేసుకో వడంతో తనకు తానే స్థాయిని తగ్గించుకున్నారన్నారు.దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను పుట్నాల మాదిరిగా అమ్ముకున్న వేరు మాకు నీతులు చెప్తారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పేడాటిస్టుల ప్రెస్ మీట్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా అన్నదమ్ములు తమ పద్ధతి మార్చుకొని ప్రశాంతంగా పలు సూచనలు సలహాలు ఇస్తే మంచిదని లేదంటే కాంగ్రెస్ ఆగ్రహానికి బలైపుతారని హెచ్చరించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్ రాజు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందు నువ్వు 2022లో మమ్ములను అక్రమంగా ఎందుకు అరెస్ట్ చేసి జైలుకి పంపించారు. స్టీఫెన్ రవీంద్రను అడగమని సలహా ఇచ్చారన్నారు.అక్రమ కేసులు పెట్టడంలో అన్నదమ్ములకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాల చైర్మన్ నరసింహారెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు పెన్షనర్ల నిరసన

నవతెలంగాణ-మహబూబ్‌నగర్
పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎస్టిఓ కార్యాలయం నిరసన తెలుపుతున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రామదాసు, ప్రధాన కార్యదర్శి నరసింహ, కిష్టయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లోని ఎస్టిఓ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ఉంటుందన్నారు.జిల్లాలోని పెన్షన్ దార్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ-మిడ్జిల్
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతు పండించిన ప్రతి పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మే రైతులు మోసపోవద్దని బాగేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు, వెలుగోముల ,అయ్యవారిపల్లి, మున్నానూర్ , వాడియాల ,వేముల, బోయిన్పల్లి గ్రామాలలో పీఎం-సీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వం రైతుల కల్లాల దగ్గరికి వచ్చి వరి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులందరూ కూడా పండించిన వరి ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్ముకోవద్దని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పిఎసిఎస్ సి ఓ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌస్ ,నరసింహ, మల్లికార్జున రెడ్డి ,సాయిలు ,విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్ , డైరెక్టర్లు సత్యం గౌడ్ బంగారు, రైతులు శ్రీనివాసులు, యాదయ్య, మల్లయ్య బీరయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, బసవరాజు, ఆయాగ్రామాలమాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ ఎంపికలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో మంగళవారం ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14,అండర్-17-విభాగాల బాల, బాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహి ంచారు.ఎంపికలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా బాల,బాలికలు హాజర య్యారు. ఆయా విభా గాల్లో అథ్లెటిక్స్' అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీఎఫ్ కార్య నిర్వాహక కార్యదర్శి శారదాబాయి మాట్లాడుతూ త్వరలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. టీజీపెటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన క్రీడా పాలసీలతో క్రీడలకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు.జిల్లా క్రీడా కారులు జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీలు వేణుగోపాల్, ఆనంద్ కుమార్, కృష్ణ, రమణ, మెర్సి , రాములు తదితరులు పాల్గొన్నారు.

7న మాదిగల ధర్మ యుద్ధ మహాసభ

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ

నవ తెలంగాణ- మిడ్జిల్
అక్టోబర్ 7నమహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎంఎస్‌పి ఉపాధ్యక్షులు టైగర్ జంగయ్య, సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ మాట్లాడారు. నవంబర్ 7న మహబూ బ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న మాదిగల ధర్మ యుద్ధ మహా సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని వారు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయవద్దని వర్గీకరణ ద్వారానే మాదిగలకు మాదిగ ఉపకులాలకు భవిష్యత్ ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుచ్చయ్య, సీనియర్ నాయకులు మావిల్లా వెంకటయ్య,గణేష్ మాదిగ, పరుశురాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారయ్య,ధనరాజ్, రాజు, వంశీ,శేఖర్, నరేష్, చందు, రమేష్, లక్ష్మణ్, రాజు మహేష్, బాలు,కృష్ణయ్య,ప్రశాంత్,అంజి, రాము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్‌గౌడ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- జడ్చర్ల
బాదేపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్‌ను గోపాల్ రెడ్డి సన్మానించారు. జడ్చర్ల మండలం క్రిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి ,బాదేపల్లి మార్కెట్ యార్డులో వైస్ చైర్మన్ మాచారం రాజేందర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను పొందాలని కోరారు.

బంజార ప్రజలు గోర్ బోలిని కాపాడుకోవాలి

- సేవా లాల్ సేన మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ లావుడియా ప్రేమ్‌కుమార్‌నాయక్



నవతెలంగాణ-నవాబ్‌పేట
బంజార ప్రజలు గోర్ బోలిని కాపాడుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాలు కుల జనాభా ఆధారంగా రిజర్వేషన్‌ను పెంచుకోవాలని సేవా లాల్ సేన మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ లావుడియా ప్రేమ్‌కుమార్‌నాయక్ అన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ బోతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అనేక అంశాలు ఉన్నప్పటికీ వాటిలో కుల సర్వే అనేది ముఖ్యమైనది. అందులో క్రమ సంఖ్య 10 లో 4వ ఆప్షన్ లో మాతృ భాష లంబాడి అని వ్రాయ బడినది. ఈ సర్వే మూలం గా ఒక కులానికి ఏఏ ఉప కులాల ఎంత మంది ఉన్నారు అనే లెక్క తెలిపోతుందనే విషయాన్నీ దుష్టిలో పెట్టుకొని, బంజార ప్రజలు మాట్లాడే భాష గోర్ బోలి భాషను రక్షించుకోవాలని మహబూబ్నగర్ జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్ లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ అన్నారు. బంజారా ప్రజల అప్పటి సంస్కృతి - సంప్రదాయాలు,ఆచారాలు అన్ని నేటి సమాజం వరకు మరిచిపోయన్నారు. కావున గోర్ బోలి భాషను రక్షించు కోవడానికి ప్రతి బంజారా బిడ్డ పై ఆధారపడి ఉన్నదని సూచించారు. కావున కులగణన సర్వే ఫారంలో క్రమ సంఖ్య 10,4వ ఆప్షన్ ను ఎన్నుకొని మాతృభాష లంబాడ అని ఉన్న ప్రదేశంలో బ్రాకెట్లో గోర్ బోలిని రాయించుకొని ,ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ- రాజాపూర్
రాజాపూర్ మండలంలో నాన్ చెరువు తండా గ్రామ పంచాయతీలోని యారోనిపల్లి తండాకు చెందిన మూడవత్ చింటూ అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం చింటూ అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల్ ఎస్టీసెల్ అధ్యక్షులు పాండు నాయక్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్, రాము కిషన్, రాజు, దేవ్య, రవి, శ్రీను తండా వాస్తవ్యులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



సామాజిక వివక్ష ఉండకూడదనే మాలల ఆత్మగౌరవ సభ

- తెలంగాణ మాల మేధావుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
సామాజిక వివక్ష, మాలలపై వ్యతిరేక స్వభావం ఉండకూడదనే మాలల ఆత్మగౌరవ సభ నిర్వహి ంచాం. ఎంపీరికల్ డాటా తీసి అభివృద్ధి ఫలాలు అందించాలి. మోడీ స్క్రీప్టును సుప్రీకోర్టు జడ్జిమెంటు ద్వారా విన్నవించింది. రిజర్వేషన్ల భూస్థాపితం కోసమే క్రిమిలేయర్‌ను ముందుకు తీసుకొస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మాల మేధావుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ అన్నారు. మంగళవారం నవతెలంగాణతో అనేక అంశాలపై మాట్లాడారు. మేము మాదిగలకు యేనాడు వ్యతిరేకంగా పనిచేయలేదన్నారు. అదే అలుసుగా తీసుకొని మమ్ములను చులకనగా చూస్తూ... ఆత్మగౌరవాన్ని కేంద్రంలో అధికారంలో ప్రధాని మోడి చేతిలో తాకట్టు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలలు, ఇతర సామాజిక వర్గాలలో ఉన్న మేధావులు నిజాలను మాట్లా డాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి దాక మేము ఎంఆర్‌పీఎస్ పట్ల గాని మాది గల పట్ల గాని ఏనాడు విమర్శలు చేయ లేదన్నారు. పీశ్వా సైన్యం 25 వేల మందిని ఓడించిన చరిత్ర మాలలకు ఉందన్నారు. మాదిగల డిమండ్ వల్ల పెరిగిన ఎస్సీ జనాభాకు అను కూలంగా అవ కాశాలు రాకుండా పరిమితం చేసేలా ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనార్టీల ఐక్యత తో రాజ్యాధికారం సాధించాలన్న విశాల స్వభావం మాలల లక్ష్యమన్నారు. అందుకే ఒకే తాటిపై నిల బెట్టేందుకే మేము ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేశా మన్నారు. మేము బాబూ జగ్జీవన్‌రాంకు ఏనాడు వ్యతిరేకం కాదన్నారు. అటెండర్, వాచ్‌మెన్, పోలీసు, వంటి నాల్గోతరగతి ఉద్యోగులకు క్రిమిలేయర్‌తో నష్టం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఐఎఎస్, ఐపీఎస్ కమీషనర్ వంటి ఉద్యోగులకు అవకాశం లేని రిజర్వేషన్ల గురించి ఇంతగా రగడ చేయడం భావ్యం కాదన్నారు.అనేక సార్లు కోర్టులో వీగిపోయిన రిజర్వేషన్‌ల అంశం మోడీ చతురుత వల్ల సుప్రీంకోర్టులో తన నైజాన్ని ప్రదర్శించాడని గుర్తు చేశారు. అయినా సుప్రీంకోర్టు సూచన చేస్తే.. అది తీర్పు అని మన సీఎం రేవంత్‌రెడ్డి జడ్జిమెంట్ కాపీని కనీసం చూడకుండా ఈ రాష్ట్రంలో నేను అమలు చేస్తానని చెప్పడం సరికాదన్నారు. విశాల హృదయంతో అందరి మన్నలను అందుకుంటూ మాలలు సమాఖ్య ఉద్యమాలకు సిద్ధమౌతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలి: ఎస్పై రాణి



నవతెలంగాణ- వీపనగండ్ల

తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని ఎస్సైరాణి విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని లక్ష్య సాధకోసం ప్రణాళికాబధంగా చదివి మం చి ఉద్యోగం సాధించి ఉన్నతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 1098, 100 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ విభాగం రాజేష్‌కుమార్ ఎస్ఓ అరుణ, ఉపాధ్యాయులు మాధవి, పారిజాత, రాధిక, జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ వనపర్తి జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని వీపనగండ్ల మండల కేంద్రంలో ఈనెల 10, 11 తేదీలలో మహా సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కుటుంబాల వారీగా జాబితా రూపొందించాలి

- కలెక్టర్ ఆదర్శ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ -వనపర్తి

ఎన్యూమరేటర్ నవంబర్ 6 నుంచి బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాయంత్రం వరకు ప్రతి ఎన్యూమరేటర్‌కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యూమరేటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నవంబర్ 6 నుండి 8వ తేదీ లోపు బ్లాక్‌ల్లో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటి పై సమాచార స్టిక్కర్‌ను అతికించాలని సూచించారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు వారు సర్వే చేయాల్సిన బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సీపీఓ భూపాల్ రెడ్డి, ఏవో కలెక్టరేట్ భానుప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహసీల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ-వనపర్తి

భవన ఇతర నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి కార్మికులకు గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అంద జేయాలని పెండింగ్ సంక్షేమ పథకాలను వెంటనే విడుదల చేయాలని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఎలక్ట్రీషన్స్, ప్లంబర్స్ యూనియన్ సమావేశం చిర్ల గోవర్ధన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. వనపర్తి జిల్లా ఏర్పడి దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ జిల్లా కార్మిక శాఖ కార్యాలయం లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా జిల్లా కార్మిక శాఖ కార్యాలయం రిజిస్టర్ కార్యాలయం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్మిక శాఖ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ దవాఖానను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్స్ యూనియన్ వనపర్తి పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు, జానంపేట చంద్రుడు, కోశాధికారి తోట వెంకటేశు, మొగిలి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు ఎస్‌కె.బాబా, కే. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండలం కార్యదర్శిగా బాల్యనాయక్

నవతెలంగాణ- పాన్‌గల్



సీపీఎం పాన్గల్ మండల కార్యదర్శిగా ఎం.బాల్యానాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఎం పానగల్ మండల్ ఎనిమిదో మహాసభ పాన్గల్ మండ ల కేంద్రంలో మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ అధ్యక్షతన 11 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బాల్య నాయక్, కమిటీ సభ్యులుగా వీ.అనిత తెల్లరాళ్లపల్లి తండా మండల కృష్ణయ్య, జములయ్య తెల్లరాళ్లపల్లి కేతిపల్లి గ్రామానికి చెందిన భీమయ్య, బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సూర్యవంశం రాము, రేముద్దుల గ్రామానికి చెందిన ఎం. వెంకటయ్య జి.వెంకటయ్య, భగత్, ఆంజనేయులు, భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాల్యానాయక్ మాట్లా డుతూ తనకు బాధ్యతలు అప్పగించిన మండల కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలు సక్ర మంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహి స్తామని తెలిపారు.

ఈ నెల 26 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మరియు బ్యాక్‌లాక్ గలవారు ఈ నెల 26 వరకు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించ వచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 4 వరకు చెల్లించవచ్చని, 500 అపరాధ రుసుముతో డిసెంబర్ 11 వరకు, వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 18 వరకు రూ.2వేల అపరాధ రుసుముతో డిసెంబర్ 27 వరకు చెల్లించ వచ్చన్నారు. మొదటి సంవత్సరం జనరల్ కోర్స్ విద్యార్థులకు 520, మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సువారికి 750, ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్స్ వారికి 520, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్స్ వారికి 750 రూపాయలు గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

108లో ఉద్యోగాలకు 7న ఇంటర్వ్యూ

నవతెలంగాణ -వనపర్తి

108లోఎ ఉద్యోగాల కొరకు ఆసక్తిగల అభ్యర్థులకు ఈనెల 7న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల 108 కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బాబోయ్..



- పెబ్బేరులో కుక్కల స్వైరవిహారం
- చిన్నారులు, వృద్ధులపై దాడి
- ఒంటరిగా బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం
- పట్టించుకొని మున్సిపల్ అధికారులు

పెబ్బేరులో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో ఏవీధిలో చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంటే దాడి చేస్తున్నాయంటున్నారు. దీంతో పిల్లలను ఒంటరిగా పాఠశాలలకు పంపలేక పోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఏ వార్డులో చూసినా గుంపులు గుంపులుగా చేరి నడుచుకుంటూ వెళ్లేవారిపై దాడి చేసిన సంఘటనలు లేక పోలేదంటున్నారు. కుక్కలు స్వైరవిహారం చేస్తూ జనంపై దాడులు చేస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. గతంలో కుక్కలను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలిం చేవారని ప్రస్తుతం కుక్కల బెడద తీవ్రంగా ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పెబ్బేరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం కుక్కల బెడద అధికంగా ఉందంటున్నారు. ఒక్కో క్కరు ఇంట్లోనుంచి కాలు బయటకు పెట్టలేని పరిస్థితి నెలకొందని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల తరలింపు ప్రక్రియ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలోనే తరలిస్తాం

- ఎద్దుల కరుణశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్



పట్టణంలో కుక్కల బెడదపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయిని వివరణ కోరగా మున్సిపల్ కేంద్రంలో కుక్కలు విపరీతంగా ఉన్నమాట వాస్తవమే. ఇటీవల చాలామంది కుక్కల వల్ల గాయపడ్డ విషయం తమ దృష్టికి వచ్చింది. వార్డుల్లో పర్య టించినప్పుడు ప్రత్యక్షంగా చూశాం. జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు తొందరలోనే వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని తెలిపారు.

కుక్కలతో సతమతమవుతున్నాం

కుక్కలతో సతమతమవుతున్నాం నాలుగు రోజుల క్రితం ఇంటిముందు నిలుచొని ఉంటే ఒక్కసారిగా వచ్చి కుక్క కాలు కొరికింది. గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతూ మనుషులను గాయపరుస్తున్నాయి. కుక్కలను పట్టణం నుండి తరలించాలి.

- కృష్ణమ్మ, బాధితురాలు

భయం భయంగా ఉంటున్నారు



పెబ్బేరులో కుక్కలు విపరీతంగా ఉండడంతో పట్టణ ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా కుక్కలు మనుషులపై పడి గాయపరుస్తున్నాయి. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు వెంటనే కుక్కలను తరలించాలి.

-గొడుగు శాంతన్న, పట్టణవాసి

ధాన్యం కొనుగోలులో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- వనపర్తి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులకు మరోసారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని, గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం చేయకూడదని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి పీపీసీ దగ్గర అన్ని వివరాలతో బ్యానర్ ఏర్పాటు చేయాలన్నారు. బుధవారానికి అన్ని పీపీసీలను ప్రారంభించాలని ఆదేశించారు. సన్నాలకు, దొడ్డు వడ్ల బస్తాలపై ప్రత్యేకమైన మార్కింగ్ ఉంటుందని అది పక్కాగా వేయాలన్నారు. ప్రతి చిన్న సమాచారాన్ని, ఎప్పటికప్పుడు వెబ్సైటు లో ఎంట్రీ చేయాలని సూచించారు. రైతులు వడ్లు పీపీసీకి తెచ్చిన తర్వాత టోకెన్స్ ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు సమగ్రంగా గైడ్ చేయాలని సూచించారు. సన్నాలకి తేమ శాతం 14 మించకూడదని, పక్కాగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత టాబ్ ఎంట్రీ చేసి, ట్రక్ షీట్ పూర్తి చేయడంతో పాటు, ఓపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలన్నారు. ఎక్కడైనా పీపీసీలలో సరిగ్గా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కంప్లైంట్స్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ డీఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి విశ్వనాధ్, ఏపీఎంలు, ఐకేపీ కేంద్రాల ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డు, సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే మండలంలో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా టెంట్, మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్మికుల కమిటీ ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్

నవతెలంగాణ -మదనాపురం

కొత్తకోట మున్సిపాలిటీ కార్మికులు (సీఐటీయూ) అనుబంధ కమిటీని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృపయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీను, కార్యదర్శిగా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా రమేష్, కోశాధికారగా మగ్బుల్, కమిటీ సభ్యులుగా మద్దిలేటి కొండన్న, మన్నెమ్మ పద్మ, రాజేశ్వరి సలహాదారులుగా నోవేల్, జాజుల రమేష్, జాన్సన్ ఎన్నికైనట్లు నిక్సన్ తెలిపారు. కృపయ్య మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తోటి కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య ఆనంద్, రాజు, కురుమన్న, శివ , లక్ష్మీ, శిరీష ,సరళ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమంలో ఏఈఓల నిరసన



కింద కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఏఈవోలు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో ఏఈవోలు కింద కూర్చుని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే పథకంలో రాష్ట్ర వ్యవసాయ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వైఖరిని నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సస్పెండ్ చేసిని 58 మంది ఏఈఓలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో ఏఈఓ సమస్యలను ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రజిత మోహన్‌రెడ్డి, జితేందర్ యాదవ్, విజయ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వ విలువలగల వృత్తి వైద్య వృత్తి

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని

నవతెలంగాణ-వనపర్తి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ సునందిని

వైద్య విద్యా మానవత్వ విలువలతో కూడిన ఉన్నత వృత్తి అని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సర నూతన విద్యార్థులు వారి విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల బోధన సిబ్బంది పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునందిని మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిజాయతీతో వైద్య విద్యా అభ్యసించి భవిష్యత్‌లో మానవత్వ విలువలు, కల్పనత్వం వైద్య వృత్తిలో నిష్ణాతులవ్వాలని ఆకాంక్షించారు. అహ్లాద వాతావరణం కలిగిన వనపర్తి వైద్య కళాశాలలో సీటు సాధించడం అదృష్టంగా భావించాలన్నారు. గాంధీ, ఉస్మానియా వంటి పేరు మోసిన కళాశాలలో తమకు సీటు రాలేదని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. 2022 సంవత్సరంలో ప్రారంభమైన వనపర్తి వైద్య కళాశాల నేషనల్ మెడికల్ కౌన్సిల్ చే వరుసగా గుర్తింపు పొందిందని, వైద్య విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా దేశం నలుమూలల వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంగారావు, అనాటమీ హెచ్ఓడీ, వైస్ ప్రిన్సిపాల్ రోహిణి దేవి, ప్రొఫెసర్లు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాదిగలను నమ్మించి మోసం చేసిన రేవంత్

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు

నవతెలంగాణ -మదనాపురం



ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్న కేశవులు మాదిగ అన్నారు. అందుకు నిరసనగా ఈనెల 7వ తేదీన మహబూబ్ నగర్ లో జరిగే మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మదనాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఎనుముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాదిగలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ ద్రోహం చేస్తున్నాడని అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందని, సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన అర్ధ గంటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణతో అమలు చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదని హెచ్చరించారు. విద్యాశాఖ తన పరిధిలోని ఉన్నదని, ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేశారన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదని హెచ్చరించారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎనుముల వెంకటేశ్వర్లు, నాయకులు గందం గట్టయ్య, అజ్జకోలు రాములు, చెన్నయ్య, శ్రీనివాసులు, వెంకటయ్య, రాములు, సునీల్, సంతోష్, శివరాం, నరేష్, కిట్టు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్లో జేవీవీ నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లు మంగళవారం ఆవిష్కరించారు. చెకుముకి పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు పెరుమాల భాస్కర్ తెలిపారు ఈనెల 7వ తేదీన పాఠశాల స్థాయి 21న మండల స్థాయి 28న జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 14,15,16వ తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలో 8,9,10వ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి, జిల్లా కోశాధికారి నాగశేషి, మండల ఉపాధ్యక్షుడు మరాటి రామకృష్ణ, హెడ్మాస్టర్ విష్ణువర్ధన్‌రావు, ఉపాధ్యాయులు గుండ్రాతి నరసింహగౌడ్, డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | నవంబర్ 06, 2024 | www.navatelangana.com

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని తుమ్మెన పేట గ్రామంలో పీఏసీఎస్ కొండనాగుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు దళారి వ్యవస్థ లేకుండా సహకార సంఘం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం పీఏసీఎస్ కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రైతులందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్యక్రమంలో కొండనాగుల పీఏసీఎస్ చైర్మన్ నరసయ్య యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కురుమయ్య, సీఈవో రాజవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి నరేష్, మాజీ సర్పంచులు సుధాకర్ గౌడ్, తిరుపతి రావు, ఎల్లికంటి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సురేందర్ రావు, డైరెక్టర్లు నిరంజన్‌గౌడ్, భూషణ, మల్లికార్జున్, అంజన్ రెడ్డి, అనిల్ గౌడ్, సురేష్, మసూద్, నాయకులు కార్యకర్తలు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సత్యాగ్రహ దీక్ష



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా పెండింగ్ డీఏలు, పీఆర్‌సీ, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్స్, రిటైర్ అయిన వారికి చేయవలసిన చెల్లింపులు వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయవర్గానికి పెండింగ్‌లో ఉంచిన ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మనమోని శేఖర్ మాట్లాడుతూ ఈ సమస్యలను నవంబర్ 22వ తేదీలోపు పరిష్కరించకుంటే నవంబర్ 23న హైదరాబాదు నందు ధర్మాగ్రహ దీక్ష చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ సురేఖ, శ్రీనివాసులు, పెంట్యా నాయక్, జిల్లా బాధ్యులు వెంకటేష్, నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్ రావు, జగదీష్, విజయ్ రెడ్డి, హరికృష్ణ, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రఘు, గోవింద్ రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్‌కుమార్, సూర్యనారాయణ, రాజావర్ధన్ రెడ్డి, మల్లేష్, నిరంజన్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో మత్స్యకారుడు మృతి

- మృతి పట్ల వ్యక్తమౌతున్న అనుమానాలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

అనుమానాస్పదస్థితిలో మత్స్యకారుడు మృతి చెందిన ఘటన కొల్లాపూర్ మండలం సోమశిలలో మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన మహేష్ అనే కాంట్రాక్టర్ ఐదు రోజుల క్రితం ఆంధ్రా ప్రాంతానికి చెందిన దాదాపు 12 మంది మత్స్యకారులను అలివి వలల ద్వారా చేపలు పట్టేందుకు తీసుకొచ్చారు. అయితే అక్కడ పని ఒత్తిడి అధికం కావడంతో వైజాగ్‌కు చెందిన నాగరాజు అలియాస్ రుద్ర(21) అనే యువ మత్స్యకారుడితో పాటు సుమన్ అనే మత్స్యకారుడు 4వ తేది తెల్లవారుజామున అలివి వలలు పట్టే ప్రాంతం నుంచి పుట్టిలో పారిపోతున్నారు. ఈ క్రమంలో ఇంకా చీకటిగా ఉండడంతో ఒడ్డుకు వచ్చామని అనుకున్న మృతుడు కృష్ణానదిలో దూకినట్లు చెప్పారు. పుట్టిలో ఉన్న మరో మత్స్యకారుడు కేకలు వేసినా ఎలాంటి పిలుపు రాకపోవడంతో భయాందోళన చెందారు. అయితే నీటిలో మునిగిన మత్స్యకారుడు మంగళవారం సోమశిల వద్ద శవమై తేలాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ మత్స్యాకారుడి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఈత వచ్చిన మత్స్యకారుడు నీటిలో ఎలా మునిగిపోతాడని, కార్తీక మాసం కావడంతో వెన్నెల కూడా ఉంటుందని, అలాంటి తరుణంలో ఒడ్డు కనిపించకుండా ఎలా ఉంటుందని, తోటి మత్స్యకారుడు కూడా నిజం చెప్పకపోవడం వంటి అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పని ఒత్తిడి భరించలేక వెళ్లిపోతున్న మృతుడిని మత్స్యమాఫియానే హతమార్చి ఒడ్డు వచ్చిందని దూకడంతో మృతి చెందినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వీటన్నిటికి నేడు మృతదేహానికి పోస్టుమార్టం చేస్తే తప్ప హతమార్చారా..? ప్రమాదమా..? అన్న విషయాలు అటు పోలీసులు, ఇటు వైద్యులు ఏం చేస్తారనేది తెలియాల్సి ఉంది.

బహిర్భూమికి వెళ్లి ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి



పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని సాతాపూర్‌లో ఓ వ్యక్తి బహిర్భూమికి వెళ్లి పీట్స్ వచ్చి చెట్ల పొదల్లో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. బల్మూరు మండలం జిన్‌కుంట గ్రామానికి చెందిన దళిత జింకుంట ఎల్లయ్య కుమారుడు గాలయ్య(42) తన పని మీద 20 రోజుల క్రితం తన స్వగ్రామమైన జిన్‌కుంట నుంచి పని నిమిత్తం పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామానికి వచ్చి ఇక్కడే నివాసం ఉంటున్నాడు. అతనికి తరచుగా ఫిట్స్ వచ్చేదని, అతని భార్యకు కూడా మతిస్థిమితం సరిగా ఉండదనీ ఎస్సై పేర్కొన్నారు. అయితే గాలయ్య సోమవారం బహిర్భూమికి వెళ్లి తన ఇంటికి సమీపంలో ఫిట్స్ రావడంతో కిందపడి ఎవరూ చూడకపోవడంతో అక్కడికక్కడే మరణించిన్నట్లు ఎస్సై తెలిపారు. పక్క ఇంటి వ్యక్తి మూత్ర విసర్జనకు వెళ్లగా చెట్లలో గాలయ్య మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపినట్లు ఎస్సై తెలిపారు. ఈ విషయంపై మృతుని తల్లి జింకుంట ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఘనంగా దాశరథి వర్ధంతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో ప్రజల గొంతుకల రుద్రవీణ ప్రజా కవి దాశరథి కృష్ణమా చార్యుల 37వ వర్ధంతిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా కోటి మా ఊరు ప్రజావాణి అన్న ప్రళయం కవితామూర్తి దాశరథి తన కవితల తో గేయాలతో తెలంగాణ ప్రజల గుండెచప్పుడు నిజాంకు వినిపించిన నిప్పురవ్వ దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ అంటూ నినదించిన ధిక్కారస్వరం నిజాం ప్రభుత్వంపై నిప్పులపై దండోరై దరువైన సమాజ హితం కోసం సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహాకవి, స్వాతంత్ర సమరయోధుడు, అభ్యుదయ కవి, మానవతావాది దాశరథి కృష్ణమాచార్యులు. తెలంగాణ సాహితిపై తన అధికార స్వరాన్ని వినిపించిన ప్రజాకవి దాశరథి నిజాం నిరకుశత్వం తన కలంతో గర్జించిన యోధుడు దాశరథి అని ప్రజావాజయకారుడు రాజారాం ప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రాజప్ప, మహమ్మద్, అశోక్ కుమార్, కుమరయ్య శ్రీకాంత్ రెడ్డి, ఇందుమతి, ఊర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్జాగా చెరువులు కబ్జా

- రోజురోజుకు మాయమవుతున్న ట్యాంకులు
- చెరువును కాపాడడంలో అధికారుల విఫలం
- మర్రికుంటలో రెండెకరాలు ఆక్రమణకు గురైందని గ్రామస్తుల ఆరోపణ
- హైడ్రా తరహా వస్తేనే మేలంటున్న ప్రజలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

చెరువులు అంటేనే రైతాంగానికి, నీటి నిల్వలక కల్పతారువులు కానీ అవే చెరువులు మరికొద్ది రోజులలో పుస్తకాలలో చదువుకునే స్థితికి చేరుకునేలా కబ్జాలకు గురవుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామ పరిధిలో మర్రికుంట కింద 30 ఎకరాలుగా ఆయాకట్టు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మర్రికుంట గత నాలుగు సంవత్సరాలుగా సమీప భూమి యజమాని రియల్ స్టార్‌కు మర్రికుంటపై కన్ను వేసి కబ్జా చేశారా అనే విధంగా చెరువులోని మట్టి తీసి చెరువును నమూనాను మారుస్తూ ఆక్రమణకు గురైందని పలువురు చర్చించుకుంటున్నారు. మర్రికుంట కబ్జాపై నవతెలంగాణకు సమాచారం అందడంతో మర్రికుంటను విజిట్ చేయగా మర్రికుంట పై సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి కుంటను పరిశీలించి ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని గుర్తించి కుంటను పునరుద్ధించేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, రైతులు కోరుతున్నారు. రోజురోజుకు ఆక్రమణకు గురవుతున్న కారణంగా కుంటలో వర్షపు నీరు పూర్తి స్థాయిలో చేరకపోవడం నీటి సామర్థ్యం తక్కువ ఉండటంతో 30 ఎకరాల ఆయకట్టు ఉన్న రైతులకు వ్యవసాయ సాగు నీటి పట్ల అరకొర నీటితో చివరి ఆయకట్టుకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> ఏ చెరువులోను సెంటు భూమిని కూడా ముట్టుకునే అధికారం జిల్లా సర్వోన్నత అధికారాలున్న కలెక్టర్ కూడా లేవు. ప్రజా ప్రతినిధులకు సైతం వాటిని ప్రోత్సహించే హక్కు లేదు. ప్రజా ప్రయోజనాలు, అవసరాల కోసం చెరువును ముట్టుకున్న దానికి చట్ట పరమైన విధి విధానాలు లోబడే జరగాలి.

కబ్జాకు గురైనట్లు తేలితె కంచను తొలగిస్తాం..



గ్రామస్తుల నుంచి మాకు దరఖాస్తు వస్తే కుంటను సర్వేయర్‌తో కొలిపించి కబ్జాకు గురైనట్లు తేలితె కంచను తొలగించి కుంటకు హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తాం.

– కేశవ్, ఇన్చార్జి తహసీల్దార్, ఉప్పునుంతల.

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-అచ్చంపేట

ఈనెల 24, 25 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరిగే నాగర్‌కర్నూల్ జిల్లా ముడోవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఐ(ఎం) ఉద్యమ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాన్‌వెస్లీ పాల్గొని మాట్లాడారు. గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు మూడేళ్ల కాలంలో కష్టజీవులు రైతాంగం కార్మిక పక్షాన మహిళల పక్షాన చేసిన పోరాటాలను సమీక్ష చేసుకొని రాబోయే మూడేళ్ల ఉద్యమ కార్యాచరణ రూపొందించి పాలకులు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు రూపొందించబోతున్నామన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక అంశాలను ఆ మహాసభలలో చర్చించబోతున్నామన్నారు. అచ్చంపేట పట్టణంలో సీపీఐ(ఎం) ఉద్యమంలో పనిచేస్తూ ఎంతోమంది అమరులయ్యారని వారి ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తూ ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం బలమైన కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం కావస్తున్న ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు కొనసాగిస్తుంది తప్ప నిర్దిష్టంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆ విధానాలే అవలంబిస్తే రాబోయే కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమం నుంచి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నల్లమల్ల ప్రాంతంలో జరుగుతున్న జిల్లా మహాసభల జయప్రదం కోసం పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు 20 నిర్విరామంగా పార్టీ కోసమే సమయమిచ్చి బహిరంగ సభ జయప్రదం కోసం వేలాది మందిని తరలించడం కోసం కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లాలన్నారు. అట్లాంటి అంశాలను తీసుకొని కార్యచరణ రూపొందించి మహాసభలో కర్తవ్యాలను తీసుకొని ఉద్యమ కార్యక్రమ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, బి.ఆంజనేయులు, చింత ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మల్లేష్, ఎం.శంకర్ నాయక్, నరసింహ, శ్రీనివాసులు, ఈశ్వర్, దశరథం, అశోక్, శివవర్మ, బాలస్వామి, తారాసింగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

700 ఏళ్ల నాటి ఇంద్రేశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి

- పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్‌కు తాడూరుకు దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇంద్రకల్ గ్రామ పొలాల్లో ఉన్న కాకతీయుల కాలం ఇంద్రేశ్వరాలయం శిథిలావస్థలో ఉందని కాపాడి భావితరాలకు అందించాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన ప్రముఖ సాహిత్య అభిమాని, జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్, కవి ఎదిరేపల్లి కాషాన్నలు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఇంద్రేశ్వరాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. గర్భాలయం, అర్థ మండపం, మహా మండపంతో పాటు ఉన్న ఇంద్రేశ్వరాలయం 700 సంవత్సరాల నాటి కాకతీయ ఆలయ వాస్తు శిల్పానికి అద్దం పడుతుందన్నారు. ఆలయం విలువల ద్వారా శాఖలు శివలింగం దేవతలు మిగతా మండపాలతో ఆటో నందులు చక్కటి మహిషాసురమర్ధిని శిల్పాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉన్నాయన్నారు. చరిత్రకు ప్రాధాన్యత గల ఈ శిల్పాలను భద్రపరిచి ఆలయాన్ని పునరుద్ధరించాలని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విన్నపం చేశారు. ఆలయానికి మరమ్మత్తులు చేసి గత వైవాన్ని సంతరించుకునేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుం వెంకటేశ్వర రెడ్డి, గ్రామస్తులు కొత్తపల్లి జానయ్య, వీ.తిరుపతయ్య పలువురు పాల్గొన్నారు.





పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

కొల్లాపూర్ నుండి పెబ్బేర్ వెళ్లే ప్రధాన రహదారి పెంట్ల వెల్లి పరిధిలోని చౌట చెరువు దగ్గర మిషన్ భగీరథ పైపు కొన్ని రోజులుగా లీకేజీ అయి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఇచ్చట గతంలో కూడా పలు సంఘటనలు చోటుచేసుకున్నాయి. అందులో భాగంగా రెండు నెలల క్రితం కొల్లాపూర్ నుండి పెబ్బేరు వెళ్లే బస్సు ఇక్కడే ఇరుక్కుపోయి ప్రయాణికులకు ఆటంకం కలి గింది. పలు సంఘటనలు చోటు చేసుకుంటున్న సంబంధి త అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అంతుచి కడం లేదు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.





పోలీసు ఉన్నతాధికారులతో డీజీపీ సమీక్ష

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం డీజీపీ కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారుతో, పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డీజీపీకి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ వివరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ ఎస్సై రవి ప్రకాష్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి చెకుముకి సైన్స్ : ఎంఈఓ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి చెకుముకి సైన్స్ సంబరాలు దోహదం చేస్తాయని కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. పట్టణంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో మంగళవారం చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్సులో ప్రావిణ్యతను పెంచడానికి సృజనాత్మకత శక్తిని వెలికితీయడానికి శాస్త్రీయ ఆలోచనలు పరిశీలనా శక్తిని రేకెత్తించడానికి సైన్స్ సంబరాలు దోహదపడతాయని శంకర్ నాయక్ వివరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల విద్యా సంచాలకులు, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్రం వారి ఆదేశానుసారం నవంబర్ 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయి, అదేవిధంగా రాష్ట్రస్థాయి డిసెంబర్ 14, 15, 16 తేదీలలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ చెకుముకి సంబరాలలో తమవంతు బాధ్యతగా పాల్గొని ఈ ప్రజాసైన్స్ ఉద్యమంలో భాగమవుతారని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏటీడీఓ యాదమ్మ, జిల్లా నాయకులు నెహ్రూ ప్రసాద్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వీరభద్రమ్, ఉపాధ్యాయినీలు ఉమాదేవి, ధనమ్మ విజయ, కౌసల్య, ఉమరాణి, జానకమ్మలు పాల్గొన్నారు.

ధర్మయుద్ధ మహాసభ సదస్సును విజయవంతం చేద్దాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గూట విజయ్



నవతెలంగాణ-తాడూరు

ఈనెల 7వ తేదీన పాలమూరులో మాదిగల ధర్మయుద్ధ మహాసభ సదస్సును విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గుట విజయ్ పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగ రంగాలలో మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు అసంబ్లీలో ఏబీసీడీ వర్గీకరణ తీర్మానంచేసే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వత్తిడి తేవాలన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏబీసీడీ వర్గీకరణ సాధించి మొదటిసారిగా పాలమూరులో అడుగుపెట్టబోతున్న మందకృష్ణ మాదిగ అన్న ఘన స్వాగతం పలుకుదామన్నారు. 7న మహబూబ్‌నగర్‌లో జరగబోయే మాదిగల మహాసభ సదస్సుకు ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా తాడూరు మండలంలోని వివిధ గ్రామాలలోని ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధం సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం విజయ్, నల్లకంటి నాగన్న, యాకోబు, బండారు ప్రకాష్, రాజు, రవి, సైదుల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాల బిల్లులు చెల్లించాలి

- బారాస మండల ఆధ్యక్షులు కొత్త రవీందర్ రావు

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల పాల రైతులకు గత ఐదు బిల్లులు ప్రభుత్వం చాలా రోజుల నుండి చెల్లించలేదు పశువుల పోషణకు దాన, పశువులను పోషించే కూలీలకు వారికి జీతలా ఖర్చులకు చెల్లించనీకే రైతుకు తలకు మించిన భారం ఏర్పడిందని బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కొత్త రవీందర్ రావు కోరారు. రైతుకు చాలా రోజుల నుండి బిల్లులు రాకపోవడంతో రైతు అప్పులు చేసి కొందరు పశువులను అమ్ముకొని మరికొందరు అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు. మరి కొంతమంది రైతులు ప్రైవేట్ కంపెనీల వైపు చూస్తున్నారు. ప్రజా పాలనా అని చెప్పే ప్రభుత్వం ఐదు బిల్లులు ఇంతవరకు చెల్లించకుండా రైతు భరోసా, వ్యవసాయ రైతుల పాల బిల్లులు చెల్లించకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించని యెడల పాల రైతులతోటి పెద్ద మొత్తంలో ఆందోళన చేపడుతామని తెలిపారు.

కర్ణాటక ధాన్యం ..
రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలి

- సరిహద్దు దాటే ప్రతి ధాన్యపు లారీని నమోదు చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వయిస్తే చర్యలు తప్పవు
- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవ తెలంగాణ - క్రిష్ణా

కర్ణాటక రాష్ట్ర నుంచి వచ్చే వరిధాన్యం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు దాట కుండగా చెక్ పోస్టుల వద్ద అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను, రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని గుడేబల్లూరు గ్రామ సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్ పొందే ందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు.తేమశాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొను గోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డుకార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు కొనుగోలు కేంద్రా ల్లోనే అందజేస్తే రెండు రోజుల్లో వారి అకౌంట్లో నిధులు జమచేస్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్న చెక్ పోస్టును పరిశీ లించారు. కర్ణాటక వరి ధాన్యం సరిహద్దు దాటకుండా కట్టడికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కర్ణాటక నుంచి వచ్చే వరిధాన్యం లారీలను వాపాస్ పంపించాలని తనిఖీల్లో నిర్లక్ష్యం చేయకూడదని, కర్ణాటకకు పోయే వరి ధాన్యపు ప్రతి లారీల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చ రించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ సుదర్శనమ్, డీఎం సివిల్ సప్లై దేవదాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఏవో సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేట నుంచి.. అరుణాచలంకు ప్రత్యేక బస్సు

- డిపో మేనేజర్ లావణ్య

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ, పరిసర గ్రామాల ప్రజలకు, భక్తులకు తమిళనా డులోని అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయాలనుకునే వారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 15న తమిళనాడు రాష్ట్రం లోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీఎస్ఆర్టీసీ నారాయణపేట డిపో నుంచి నడపాలని నిర్ణయించినట్లు డీఎం లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 13న సాయంత్రం 7 గంటలకు పేట బస్టాండ్ నుంచి బయలుదేరి మలసటి రోజు ఉదయానికి ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం విఘ్నేశ్వరుని దర్శనం, వెల్లూరులోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం నవంబర్ 14వ తేదీ రాత్రి 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అరుణా చలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 15 న మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి 16-11-2024 న ఉదయం 8 గంటలకు నారాయణపేటకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అరుణాచల గిరి ప్రదర్శన టూర్ ప్యాకేజీ టీఎస్ఆర్టీసీ ఒక్కొక్కరికి రూ.3,900 గా సంస్థ నిర్ణయించినట్లు తెలిపారు. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా నారాయణపేట నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ముందస్తుగా నారాయణపేట బస్టాండ్ లో రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చునని, ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 7382826109 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

చిరుతల బెడద నుంచి..
రైతులను, పశువులను రక్షించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లా పరిధిలోని మద్దూరు, దామరగిద్ద, నారాయణ పేట మండలాలతో పాటు జిల్లాలో అటవీ ప్రాంతంగా ఉన్న ప్రదేశాల దగ్గర తరుచు చిరుతపులులు పశువుల మీద దాడి చేసి రైతులకు అపార నష్టం కలిగి స్తున్నాయని, రాత్రి సమయాలలో పొలాల దగ్గర రైతులు వారి పంటలను అడవి జంతువుల బారి నుంచి కాపాడుకునేందుకు కాపలాగా ఉన్న సందర్భాల్లో దాడి చేసి గాయపర్చిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ అన్నారు. సోమవారం పేట మండలం బండగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని గనిమోని బండ గ్రామానికి చెందిన వెంకటప్ప మేకలు మేపుకుని ఇంటికి తిరిగి వచ్చే సమయం లో చిరుత దాడి చేయడం తో చెల్లచెదురు అయిన మేకలు నేటి ఉదయం రెండు చనిపోయినట్లు తెలిపారు.వత్తు గుండ్ల గ్రామానికి చెందిన శంకర్ నాయక్ మేక లను మేపుతుండగానే మిట్ట మధ్యాహ్నం దాడి చేసి గాయ పరిచిందన్నారు. ఇలా ంటి ఘటనలు ఈ 6 నెలల కాలంలో పదుల సంఖ్యలో జరిగిన అటవీ శాఖ అధికారులు ఏ మాత్రం చిరుత పులులను కట్టడి చేయక పోవడం వలన రైతులకు అపారానష్టం వాటిల్లుతుందని, అధికారులు స్పందించి చిరుతలను కట్టడి చేయాలని, చిరుత దాడిలో గాయపడి చనిపోయిన పశువులకు , పులి దాడిలో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

నామినల్ రోల్స్ యు డైస్‌పై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రతి పాఠశాల నుంచి విద్యార్థుల నామినల్ రూల్స్ తప్పులు లేకుండా పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ తెలిపారు. మంగళవారం ఆదర్శ బీ ఈడి కాలేజీలో నామినల్ రోల్స్ యు డైస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు పూర్తి వివరాలు ఆధార్ నామినల్ రూల్స్ పంపాలన్నారు. ప్రహరీ కమిటీలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక అధికారి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ యు డైస్ ఫారం పూర్తిగా నింపాలన్నారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ, టీఎస్ ఎంఎస్, ఏఐడీఈవో, మన్నె పాఠశాలలలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశిష్ట స్క్రీన్ టూల్స్ ద్వారా అందరూ విద్యార్థులకు స్క్రీన్ చేయాలన్నారు. డీఎస్ఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ 2023 - 24 నారాయణపేట జిల్లా ఇన్ స్ప్రెడ్ అవార్డులకు 18 జిల్లా స్థాయికి ఎంపికైందని తెలిపారు.

కులగణన సర్వే మెప్మా ఆర్పీలకు అప్పజెప్పాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్

నవతెలంగాణ -- నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేను మునిసిపల్ పట్టణాలలో ఆర్పీ లకే అప్పజెప్పాలని సీఐటీయూ జిల్లా కార్య దర్శి బాల్ రామ్, మెప్మా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య ఆధ్వ ర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతి పత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణాలలో పనిచేస్తున్న ఆర్పీలకు వార్డు లలో అన్ని కుటుంబాలపై సంపూర్ణ అవగాహన ఉంటుందని, సమగ్రంగా సర్వే చేయగలరన్నారని, సర్వే శిక్షా ఇచ్చి ఉపాధ్యాయుల చేత సర్వే చేయలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆర్పీలకు అన్యాయమన్నారు. డిగ్రీ ,పీజీ, బీఈడీ చదువుకున్న ఆర్పీలు ఉన్నారని, కులగణన సర్వే ఆర్పీలకు అప్పజెప్పాలని కోరారు. మెప్మా పీడీ స్పందిస్తూ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ నాయకులు లింగమ్మ ,సుజాత, గౌసియా ,నాగేంద్రమ్మ, జి. లక్ష్మీ, రఘు బాయి, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ - మక్తల్

నారాయణపేట జిల్లా సస్యశ్యామలంగా మారాలంటే నారాయణపేట -మక్తల్ - కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో తమ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నవంబరు 3, 4 తేదిలలో రెండు రోజులపాటు విజయవంతంగా జరిగాయన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుంచేందుకు మహాసభలో 12 తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. నారాయణపేట- మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల పథకము పనులు ప్రారంభించాలని, జిల్లాలో బీఈడీ, ఇంజినీరింగ్,పీజీ,కాలేజీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కేంద్రాలలో నూతన కోర్సులతో కూడుకున్న ఐటిఐ ఒకేషనల్ వంటి వృతి విద్య కాలేజీలను ఏర్పాటు చేయాలని, సాగునీటి సామర్థ ం వినియోగానికి ప్రధాన వాగులు, గొలుసుకట్టు చెరువుల మధ్యలో చెక్ డ్యాములను నిర్మించాలన్నారు. అన్ని మండ లాల కేంద్రా లను కలిపె డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. మక్తల్ -నారాయణపేట రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని, నేరేడగం భూత్పూర్ గ్రామాల నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ని అమలు చేయాలని, కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలని, జిల్లాలో పాలసీతాల కేంద్రాలను మంజూరు చేయాలని, చేనేత, మత్స్య, గొర్రెల మేకల పెంపక,గీతక్షౌర, రజక తాడితర వృత్తులకు చే యూత ఇవ్వాలన్నారు. అవసరమైన పనిముట్లు ,మార్కెట్ సదుపాయము, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించాలన్నారు. మహాసభలలో సీపీఐ(ఎం) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా జీ వెంకట్రా మరెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా గోపాల్, అంజలా గౌడ్ పుంజనూరు ఆంజనేయులు, బాల్ రామ్, జిల్లా కమిటీ సభ్యులుగా గోవింద్ రాజ్,కాశప్ప, నరహరి, అశోక్, బాలప్ప , దస్తప్ప బొమ్మన్ పాడ్ బల్ రామ్ ,మహ్మద్ అలీ, శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఇద్దరు నిందితుల రిమాండ్ : డీఎస్పీ

- 5.3తులాల బంగారం, 35 తులాల వెండి వస్తువులు
- రూ.3,71,000విలువైన వస్తువులు జప్తు



నవతెలంగాణ - మరికల్

మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్ప డుతున్న ఇద్దరి నిందితులను పట్టుకొని రిమాండ్ చేసినట్లు డీఎస్పీ ఎన్. లింగయ్య పేర్కొన్నారు. మంగ ళవారం మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ మరికల్ గ్రామానికి చెందిన మూడవత్ హన్మంతు 5 రోజుల క్రితం తన కుటుంబ సభ్యులతో కలిసి దీపా వళి పండుగ నిమిత్తం తన ఇంటికి తాళం వేసి తన బంధువుల ఇంటికి హైదరాబాద్‌కు వెళ్లాడని, తిరిగి తేదీ 02.11.2024 ఉదయం 09.00 గంటలకు తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగల గొట్టబడి ఉంది. ఇంట్లో బీరువా పగలగొట్టి అందులో గల 3 మాసాల బంగారు కమ్మలు , 20 తులల వెండి పట్టీలు దొంగలించినారని మరికల్ పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో మరికల పోలీస్‌లు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇందు కోసం ఒక స్పెషల్ టీం ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పాత నేరస్తుడైన తమ్మిరెడ్డి నరసిములు తండ్రి వెంకట య్య(45) కులం ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, చందాపూర్ గ్రామం, మక్తల్ మండలనికి చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మరికల్ బస్టాండ్‌లో తిరుగుతుండగా మరికల్ పోలీసులు ఆయన్ని పట్టుకొని విచారించగా అట్టి నేరస్తుడు తను మరికల్ లో చేసిన దొంగతనాన్ని ఒప్పుకోని తనతో పాటు ఇట్టి దొంగతనంలో పాలు పంచుకున్న ఇంకో నేరస్తుని పేరును కొల్పూర్ నరసింహ తండ్రి కృష్ణమయ్య (40) కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయం, వడ్వాట్ గ్రామం, మక్తల్ మండలం, అని చెప్పగా ఆయన్ని కూడా పట్టుకొచ్చి విచారించగా వారిద్దరు కలిసి చేసిన దొంగతనం గురించి ఒప్పుకున్నారు. అదే విధంగా గత సంవత్సరం కూడా కొల్పూర్ నరసింహ తండ్రి కృష్ణమయ్య, మరికల్ మండల పూసల్ పహాడ్ గ్రామం లోని అర్ధ రాత్రి సమయంలో ఎవరు లేని ఓ ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరు వాను , దాని లాకర్‌ను కూడా పగలగొట్టి అందులో ఉన్న బంగారపు కమ్మ బుట్టలు ,వెండి వస్తువులు రూ. 20,000/- లను దొంగతనం చేసి తన ఇంట్లో దాచి ఉంచినడాని తెలిపినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కొల్పూర్ నరసింహ తండ్రి కృష్ణమయ్య, మరికల్ గ్రామం లో పగలు పూట రెక్కి నిర్వహించి ఎవరు లేని ఒక ఇంటిని చూసి ఆ ఇంటి మెట్ల దగ్గర ఉన్న ఇంటి తాళాన్ని తీసుకొని ఇంటి తాళం తీసి ఇంట్లోకి వెళ్లి ఇంట్లో ఉన్న బీరువాని పగలగొట్టి అట్టి బిరువాలో గల బంగారు మకర కొందనలు, బం గారు బుట్టలు, బంగారపు ఉంగరం, బంగారు చైన్, బంగారు గుండ్లు, 2 బంగారు గాజులు, రూ. 5,000 ల నగదును దొంగతనం చేసి తన ఇంటికి తీసుకొని వెళ్ళి ఇంట్లో దాచి పెట్టినాడని తన నేరాలను ఒప్పు కున్నట్లు తెలిపారు. ఈ మాడు కేసులకు సంబంధించి కొల్పూర్ నరసింహ ఇంటికి వెళ్లగా అతను తన ఇంట్లో దాచి ఉంచిన మాడు కేసులకు సంభందించినా బంగారు, వెండి వస్తువులను చూపించినట్లు తెలిపారు. అవి 35 తులల వెండి వస్తు వులు , 5.3 తులల బంగార వస్తువుల వాటి విలువ రూ.3,71,000 /- రూ. ఉంటుందని వా టిని రికవరీ చేసి నిందితులిద్దరిని రిమాండ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కేసులను ఛేదించడంలో బాగా పని చేసిన మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ మురళీ, క్రైమ్ టీమ్ రవీందర్, తిరుపతి రెడ్డి లను డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ అందజేశారు.

బ్యాంకులలో, ఏటీఎంల వద్ద..
అప్రమత్తంగా ఉండాలి : సీఐ



నవ తెలంగాణ - నారాయణపేట

బ్యాంకులలో, ఏటీఎంల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మంగళవారం సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బంది జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ పరిసరాలలో ఉన్న వారి ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎం ల వద్ద ప్రతి రోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధిక మొత్తంలో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని, తగిన జాగ్రత్తలు పాటించాలని తెలి పారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్ ఇవ్వ రాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని సూచించారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్ప పాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగు తుందని అన్నారు. అలాంటి దొంగతనాలకు చెక్ పెట్టడానికి బ్యాంకుల వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్యాంకుల వద్ద నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉంటేవాటిని సీజ్ చేయడం జరుగుతుందని, బ్యాంకుల వద్ద నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు బ్యాంకుల వద్ద లావాదేవీలు జరపడానికివచ్చే కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

తపస్ ఆధ్వర్యంలో ధర్మ గ్రహ దీక్ష



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం ధర్మ గ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లి కార్జున్, జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ లు ఇవ్వాలని నూతన పీఆర్సీ లు ప్రకటించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు పర్చాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 22న పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, 28 అక్టోబర్ వివిధ కార్యా లయా లలో తహసీల్దార్లకు వినతి పత్రాలు సమర్పణ, నవంబర్ 5న జిల్లా కేంద్రాలలో తపస్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుం దని అన్నారు. మేము కూడా ప్రభుత్వంలో భాగస్వాములం అని తెలిపారు. ప్రభుత్వం ఈ విధంగా అవలంబిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభు త్వానికి పడుతుందని హెచ్చరించారు. మేము కొత్త కోరికలు కోర డం లేదని తమ హక్కులని అడుగుతున్నామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే తమ కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘరానా మోసగాడు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్‌లో ఓ యువ ఘరానా మోసగాడు హల్చల్ చేశాడు. నిమిషాల వ్యవధిలోనే నాలుగైదు దుకాణాల్లో సరు కులు కొంటున్నట్లు వ్యాపారస్తులను నమ్మించి వారి వద్ద నుంచే కొంత నగదు సొమ్మును కాజేసి పట్టపగలే పరారైన సంఘటన ధరూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ముందుగా ఓ చికెన్ సెంటర్‌వద్దకు వెళ్లి 10 కిలోల చికెన్ కావాలని అడిగాడు. వాళ్లకు ఆర్డర్ ఇవ్వడ ంతో పాటు నాకు 4,100 నగదు అవసరం ఉందని నీకు నేను ఫోన్ పే చేస్తా నని చెప్పడంతో వాని మాటలను నమ్మి సదరు వ్యాపారి 4, 100 చేతికిచ్చాడు. నువ్వు ఇక్కడే కూర్చో నేను కోళ్లు కోసుకొస్తానని చెప్పి వెళ్ళగానే మెల్లగా జారుకుని మరో సిమెంట్ షాప్ దగ్గరికి వచ్చాడు 16 సంచులు సిమెంట్ కావాలని... నాది దరూరేనని నిన్న మా డాడీ వేసుకుపోయాడని నమ్మించి... అక్కడ కూడా 10 వేల రూపాయల నగదు మేస్త్రీలకు ఇవ్వాల్సి ఉందని అడిగాడు. ప్రస్తుతం చేసుకున్న సిమెంట్ బ్యాగుల అమౌంటు...నిన్న పాత బాకీ.. ఇప్పుడు తీసుకున్న పదివేల నగదు మొత్తం కలిపి మా మమ్మీ తో ఇప్పించి రిక్షా వెంబడి పంపి స్తానని నమ్మించాడు. ఆ మోస గాడి మాటలు నువ్వు నన్ను పదివేల నగదు నువ్వు వాళ్ళ చేతిలో పెట్టగా.. రిక్షాలో ఐదు సంవత్సరాలు వేసుకునేలోపే మాయమై పోయాడు. వైఎస్సార్ చౌరస్తా పెట్రోల్ బంక్ చౌరస్తా గట్టు బస్టాండ్ ప్రాంతాల్లో గాలించిన దొరకలేదు. మరో దుకాణంలో కూడా ఇలాంటి మోసమే చేసి మొత్తం నాలుగు దుకాణాల్లో అరగంటలోపే మాయం అయిపోయాడు. ఆ మాయగాడి వయస్సు 20 ఏళ్ల నుంచి 25 ఏళ్ల మధ్యలో ఉంటుంది.ఈ ఫోటోలో కనిపిస్తున్న యువకుడు ఎక్కడైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో అమరుల్ డీవీ కృష్ణ, రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు మంగళవారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము మాట్లాడుతూ పెట్టుబడి దారీ దోపిడీ సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్ట జీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అని అ న్నారు. పెట్టుబడిదారీ దోపిడీని, భూస్వాముల, పె త్తం దారుల అణచివేతను ఓడించాలని కోరారు. దేశ ంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమార్చాడాన్ని పెట్టుబడి దారే భూస్వామ్య విధా నానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని, కోర్టులని పాలకులు తమకనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అదానీ, అంబానీల దోపిడీ పెరిగి పోతుందని, దీనికి పాలకులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకులు ఇవ్వటం లేదని రైతులను నిండా ముంచుతున్నారని, ఇది తప్పుడు పద్ధతని విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, కనీసం రైతు బీమా గాని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన నిరుద్యోగం పెరిగిపోయిందని, దేశంలో ప్రవే టీకరణ, సరలీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతోటి దేశాన్ని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మహి ళలకు రక్షణ లేదని, పేద ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. విప్లవోద్యమంలో తరిమల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డీవీ కృష్ణ, కొల్ల వెంకయ్య, మాదాల నారాయణ స్వామి, కానూరి వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, పంచాది నిర్మల, జంపాల ప్రసాద్, జార్జి రెడ్డి, పైలా వాసుదేవరావు, విక్రమ్ బత్తుల వెంకటేశ్వరరావు, నీలం రామచంద్రయ్య, పోట్ల రామనరసయ్య, భోగా శ్రీరాములు, గడ్డం వెంకటరామయ్య, ధర్మన్న, బాటన్న,ఎల్లన్న, రాయలచంద్ర శేఖర్, సుశేన, చింతా లక్ష్మి, వల్లూరు వెంకయ్య, పొట్లపల్లి శ్రీశైలం సుశేన, చింతా లక్ష్మి ల ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ వర్ధంతి సభలో పలువురు పా ల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బీ. యాదగిరి కాలేశ్వర్ ,పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , మండల కార్యదర్శి బి. నర సింహ, డివిజన్ నాయకులు, ప్రశాంత్, చెన్నారెడ్డి, బాల కృష్ణ, రాములు, అంజి అరుణోదయ సాయిలు, గణేష్, అశోక్ శేర్నపల్లి నరసింహులు, ఉదయ్, బాలప్ప, వెంకటప్ప, మాణిక్యప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ లో చేరిక ..

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో మంగళవారం అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అంగడి హనుమంతు, మేస్త్రి వెంకటప్ప, పెద్ద మాణి క్యప్ప, నాగప్ప, వడ్డే వెంకటప్ప, ఎం.మాణిక్యప్ప, మొండి కేశవులు, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పార్టీలో చేరారు.. వారికి పార్టీ జిల్లా కార్యదర్శి బీ.రాము పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఈ ప్రాంతంలో పేదల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తుందని, ఈ ప్రాంత ప్రజలు, రైతులు కార్మికుల, సమస్యలపై నిరంతరం పోరాడుతారని, నారాయణపేట జిల్లాలో పేదలకు కూడు, గూడు, విద్య, వైద్యం, అందు బాటులో ఉండాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించిందని, జిల్లా జల సాధన ఉద్యమంలో ముందుండి పోరాటాన్ని కొనసాగించిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పోరాడుతున్నది, బూర్జువ పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా పేద ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను నిలదీస్తూ, ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై రాజీ లేని పోరాటం నిర్వహిస్తున్నది. పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, పార్టీ జిల్లా నాయకులు యాదగిరి, కాలేశ్వర్, పార్టీ మండల కార్యదర్శి, బి.నరసింహ, పార్టీ డివిజన్ నాయకులు, ప్రశాంత్, చెన్నారెడ్డి బాలకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
బుధవారం | నవంబర్ 06, 2024 | www.navatelangana.com

దరఖాస్తు చేసుకోండి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నర్సింగరావు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత గల వికలాంగులకు సర్టిఫికెట్ కొత్తవి, రెన్యువల్‌కు సదరం క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంప్ ఈ నెల మొత్తం ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నిర్వహిస్తున్నట్లు అర్హత గల వికలాంగులుసర్టిఫికెట్స్ కొత్తవి తీసుకోవడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసు కున్న వారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద హాజరు కావాలని, హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లు ఈ నెల 12, 19, 26 తేదీన శారీరక వికలత్వం, కంటి వికలత్వం గల వారికి 13, 20, 27 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి 7, 14, 21, 28 తేదీలలో శారీరక మానసిక, చెవిటి, మూగ వికలత్వం వారికి 8, 22, 29 తేదీలలో చెవిటి,మూగ వికలత్వం గలవారికి క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు.

బీసీ కులగణన సర్వేలో .. నో కాస్ట్ అంశాన్ని చేర్చాలి

- పాలమూరుఅధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ ఇక్బాల్ పాషా

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇటీవల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో పౌరుల ప్రజాస్వామిక హక్కుగా నో కాస్ట్, నో రిలీజియన్ ఆప్షన్ కాలంను చేర్చాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం డీ. ఇక్బాల్ పాషా, కో కన్వీనర్ డీ. హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల జీవితాలకు పెను ముప్పు కల్పించే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణలను బేషరతుగా ఎత్తి వేయాలని, రాజోలి మండల పెద్ద ధన్వాడా దగ్గర ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆశేష ప్రజానీకం చేస్తున్న పోరాటం న్యాయమైనదని, ఫ్యాక్షన్ రాజకీయ నాయకుల ఎలాంటి ఒత్తిళ్లకూ, బెదిరింపులకూ లొంగకుండా ఆయా గ్రామీణ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటానికి పాలమూరు అధ్యయన వేదిక మద్దతు ఇస్తున్నదని ప్రకటించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు.. ధరూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి అనిల్ ఎంపిక



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం ఉండవల్లి లో జరిగిన జోనల్ స్థాయి అండర్ - 14 కబడ్డీ పోటీలలో గద్వాల జిల్లా తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ ఎనిమిదవ తరగతి విద్యార్థి అనిల్ ఎంపికయ్యాడు. ఈ నెల 7వ తేదీ నుంచి పదవ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ -14 కబడ్డీ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతాయని, ఈ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరచాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి సూచించారు. రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న విద్యార్థిని వీ. శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నిరుద్యోగ యువతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మాజీ ఎమ్మెల్యే,ఏఐసీసీ కార్యదర్శి ఎస్‌ఏ సంపత్ కుమార్



నవతెలంగాణ - అయిజ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు,ప్రైవేటు పరిశ్రమంలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఉన్నత విద్య,సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అల్లంపూర్‌నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతీ, యువకులు గ్రామాల్లోని అందరికీ అవ గాహన కల్పించాలని, తెలంగాణ చిన్న , మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో అలంపూర్ నియోజకవర్గం ముందుండాలని కోరారు.కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి,గ్రంథాలయచైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, ఎంఎస్‌ఎంఈ కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ అధికారులు ప్రోటోకాల్ పాటించరా

- గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు



నవతెలంగాణ - ధరూర్

ఎండోమెంట్ అధికారులకు ప్రోటోకాల్ పాటించరా అని జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ప్రశ్నించారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఉదయం తెలుగు డైలీ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవా ల సందర్భంగా నాయకులకు ముందుగానే ఆహ్వాన పత్రిక అందజేశారు . ఎండోమెంట్ అధికారి ఈవో పురెందర్ అయితే గత నెల 18న గ్రంథాలయ చైర్మన్ గా తను ప్రమాణస్వీకారం చేశానని పేర్కొన్నారు. అయితే ప్రోటోకాల్ ప్రకారంగా తనకు ఎటువంటి ఆహ్వాన పత్రిక ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈవోకి బడుగు, బలహీన వర్గాలపై బేధా భిప్రాతాలు ఎందుకని అన్నారు. ఆహ్వాన పత్రిక ఇవ్వక పోయినా ఫోన్ చేసి చెప్పినా బాగుండేదని తమపై ఎందుకు ఇంత కక్ష ఈఓకు , ఈఓ అంటే ఏదో ఒక ఆలయానికి పట్టం కట్టిస్తే బాగుంటది కానీ , అల్లంపూరు , రేణుకా ఎల్లమ్మ , పాగుంట ఇలా ఎన్నో ఆలయాలకు అధికారం కట్టాబెడితే అధికార దాహం తలకెక్కి పిచ్చి పిచ్చి చేష్టాలు చేస్తున్న ఈఓపై వెంటనే చర్యతీసుకోవాలని అన్నారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తిలేదని , ఎండోమెంట్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్తామని గ్రంథాలయ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఐసీడీఎస్ అధికారికి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో ప్రాజెక్ట్ మీటింగ్లో నూతనంగా వచ్చిన ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి హేమలతను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తూ.. 'ధర్మ శాస్త్రం ఏది!' అనుగ్రంథాన్ని బహుమతిగా మల్దకల్ మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన అంగన్వాడీటీచర్ చిట్టెమ్మకి బహుమతిగా ఇచ్చారు. అలాగే ధర్మశాస్త్రం ప్రతి ఒక్కరూ చదవాలి చాలా గొప్పది అంటూ..నేను కూడా ఖచ్చితంగా చదువుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దెలబండ గ్రామానికి చెందిన టీచర్ మంజుల, రాధా రాణి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

భారత్ మాల రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ- జోగులాంబగద్వాల/గట్టు

గట్టు మండలంలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను కలెక్టర్ బీ ఎం సంతోష్ ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహ దారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనెక్టివిటీ అందిస్తామని అన్నారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజినీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక సమస్యను పరిష్కరించాలి

- వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ క్లెయిమ్స్‌ను పరిష్కరించాలి
- తెలంగాణ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రత్నకరం కోటం రాజు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా జనరల్ బాడీ సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరువందల టన్ను లెక్క ఇసుక సరఫరా చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు సరఫరా చేయకపోవడంతో జిల్లాలోని వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో లక్షమంది నిర్మాణ రం గంపై ఆధారపడి ఉన్నారని ఇసుక లేకపోవడంతో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వ్యవసాయ కూలీలుగా వలస పోతున్నారని, కనీసం చదువుకునే పిల్లలకు ఫీజులు కట్టలేక రోగాలు వస్తే చూయి ంచుకోవడానికి డబ్బులు లేక అప్పుల ఊబీలో కోరుకుపోతున్నారని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పం దించి ఇసుక సరఫరా చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే వెల్ఫేర్ బోర్డులోని కొన్ని స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదన విరమించుకొని ప్రతి ఒక్కరిని వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసిపెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించి దళారి వ్యవస్థ నిర్మూలి ంచా లన్నారు. 60 ఏళ్ల దాటిన కార్మికులకు పించన్ ఇవ్వా లని చదువుకున్న కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్స్ , ఇంటి స్థలాలు, ఇల్లు ఇవ్వాలని,ప్రతి కార్మికుడికి ఒక మో టార్ బైక్ మెటీరియల్ తీసుకో వడానికి బ్యాం కు రుణాలు ఇవ్వాలని, వీటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో భవనిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు సంఘ టితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీవీ నరసింహ , భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, వెంకటేష్ , మండల అధ్యక్షులు కోటేష్, జిల్లా నాయకులు మోష, సీతారాములు, అంజి, బుచ్చన్న, పాంటున్నసామేలు,కిష్టప్ప,రాజన్న , గాలెన్న పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కనితదేవి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పిల్లలు చదువుకునేలా ప్రోత్సహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు. మంగళవారం గద్వాల మండలంలోని గుంటిపల్లి, రేకులపల్లి గ్రామాల్లో బాలకార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు పత్తి, మిరప పొలాల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్య చాలా అవసరం అని, చిన్న వయసులోనే పని చేయడం కాకుండా పాంశాలలో ఉండి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అన్నారు. పర్యటనలో భాగంగా పంట పొలాల్లో 18 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులు పనిచేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారి వివరాలు సేకరించి, పరిస్థితులను సమీక్షించారు.చిన్నారులు పని చేయడం కాకుండా విద్యను కొనసాగించడం అత్యవసరం అని అన్నారు. చిన్నారులను గుంటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పిం చారు. ప్రధానపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలతోకలిసి బాల్య కార్మికత్వం వల్ల విద్యను వదిలి వేస్తున్న చిన్నారుల సమస్యలపై చర్చించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పంట పొలాల్లో, పత్తి లేదా ఇతర కంపెనీలలో పనిచేయడానికి పంపవ కూడదని అన్నారు. బాల్య కార్మికులను నియ మించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి సందర్భాలలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బాల్యకార్మికులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, అడ్వకేట్ రాజేందర్, గద్వాలరూరల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజల పక్షమా.. కార్పొరేట్ పక్షమా..?

- బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం ప్రజల పక్షమా కార్పొరేట్ పక్షమా అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్వ విజయ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు స్థలాన్ని రైతులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ ప్రాణాలను కబలించే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలన్నారు. పచ్చని పొలాల్లో చిచ్చు పెట్టి ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టే ఈ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలన్నారు. గాలి, నీరు, ఆహారం కలుషితమై ప్రజలు రోగాల బారినపడి ప్రమాణాలు తగ్గి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఇక్కడ పండే పచ్చని పైర్లు, నల్లరేగడి భూములు బీళ్లుగా మారి వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు. స్థానికంగా ప్రజాసేకరణ చేయకుండా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైందికాదని అన్నారు. కనీసం గ్రామ పంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదన్నారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉండి పంటలు వేశారని, ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందన్నారు. 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపునకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాలకు సేకరించిన భూమి పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా.. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైందికాదన్నారు. పరిశ్రమ ఏర్పాటైతే ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే ప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, ననునూరు, మాన్ దొడ్డి, తుమ్మిళ్ల, పచ్చర్ల, తనగల, అయిజ మండలంలోని నౌరోజీ క్యాంపు, చిన్న తాండ్రపాడు, కేశవరం, వేణిసొంపురం గ్రామాలు, తుంగభద్ర నది పరివాహ గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని, ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల్లి పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు ఆ పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నామనడం హాస్యాస్పదం అని అన్నారు. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన ప్రజా ఉద్యమానికి తమ వంతు సహకారం ఉంటుందని ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కష్టాల్లో ఉంటే.. ఎమ్మెల్యే విదేశాల్లోనా..?

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలు కష్టాల్లో ఉంటే ఎమ్మెల్యే విదేశాల్లో పర్యటిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్. కురువ విజయకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్వాల ప్రజలు తీవ్ర ఇబ్బందులలో ఉంటె ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం ప్రభుత్వ సొమ్ముతో విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు అందుకు నాయకుడు అని దుయ్యబట్టారు.. టూరిజం శాఖ ఆధ్వర్యంలో లండన్‌లో అంతర్జాతీయ టూరిజం ఎక్స్పోలో తెలంగాణ టూరిజం శాఖ తరుపున స్టాల్ ఏర్పాటు చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 5 మంది ఎమ్మెల్యే లకు ఏమి పని అని ప్రశ్నించారు. బిజ్వారం గ్రామానికి చెందిన బీసీ వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన ఎమ్మెల్యే సోదరుడు బండ్ల రాజశేఖర్ రెడ్డిని కాపాడటం కోసం పోలీసులపై తీవ్ర ఒత్తిడీ తెచ్చి అరెస్టు కాకుండా చేస్తున్న ఎమ్మెల్యేని కూడా ఈ కేసులో ఏ -2 గా చేర్చి శిక్షించాలని డిమాండ్ చేశారు. నడిగడ్డలో బండ్ల కుటుంబం చేతిలో ఇప్పటికే అనేకమంది అమాయక ప్రజలు చనిపోయారని, చనిపోయిన పేదవారి శవాలకు వెలకట్టే బండ్ల కుటుంబాన్ని పీడీ యాక్టు పెట్టి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేళ రాజేశ్వరి మృతి వెనుక ఎమ్మెల్యే లేకపోతె ఇప్పటి వరకు అమ్మాయి కుటుంబ సభ్యులను ఎందుకు పరామర్శించలేదని, నిందితుడిని అరెస్టు చేయమని పోలీసులను ఎందుకు డిమాండ్ చేయడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీనా...? కాంగ్రెస్ పార్టీనా...? అన్ని ప్రశ్నించారు. జిల్లా బీఆర్ఎస్ ఆఫీసుకు సంబంధించిన డాక్యుమెంట్లను పార్టీ అధిష్టానానికి హ్యాండ్ ఓవర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య, మంద మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, బీచుపల్లి, మాత్తళి, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే



నవతెలంగాణ - గట్టు

కుటుంబ సమగ్ర సర్వే బుధవారం నుంచి గట్టు మండలంలో ప్రారంభమవుతుందని, 16,695 ఇండ్ల సర్వేకు 101 బ్లాక్‌లను ఏర్పాటు చేయా లని, ఒక్కొక్క బ్లాక్ ఒక్కొ క్క ఎన్యూమరేటర్, పది మంది ఎన్యూమరేటర్లపై ఒక సూపర్‌వైజర్‌ను నియమించినట్లు ఎంపీడీవో చెన్న య్య మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహ కరించాలని కోరారు.

11న అప్రెంటిస్ మేళా

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల లో ప్రధానమంత్రి నేషనల్ అప్రేంటిషిప్ మేళా ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్.వీ.వీ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రేంటిషిప్ మేళాకు హైదరాబాద్ నుంచి వివిధ కంపెనీలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఐటీఐ పాసైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఒక జిరాక్స్ సెట్ తీసుకుని ఈ నెల 11న ఉదయం 10.00 గంటలకు గవర్నమెంట్ ఐటీఐ కాలేజీలోహాజరు కావాలని తెలిపారు. మిగితా వివరాలకు ఫోన్ నెంబర్లు 9110523925, 8341441763 సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీ గోవింద్ తెలిపారు. బుధవారం 132 కేవీ సబ్ స్టేషన్ అయిజ నుంచి వెళ్లే 33కేవీ మద్దెలబండ ఫీడర్‌లో, లైన్ హేవీ స్విచ్ మరమ్మతులు , ట్రీ కటింగ్ పనులు చేపడుతున్నందున మల్దకల్ మండలంలోని 33కేవీ మద్దెల బండ ఫీడర్ పరిధి లోకి వచ్చే మద్దెలబండ, నాగరదొడ్డి, తాటికుంట సబ్ స్టేషన్ లకు ఉదయం 11:00 గంటల నుంచి 13:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏ డీ పేర్కొన్నారు. విద్యుత్ వినియో గదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - మల్దకల్

రాబోయే వేసవిని ప్రస్తుతం పంటలను దృష్టిలో ఉంచుకొని వృథాగా వాగుల వెంట నీళ్లు వెళ్లకుండా రైతులకు ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. డాక్టర్ ఎస్‌ఏ సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ నాయకులు మంగళవారం మల్దకల్ మండలంలోని నాగర్ దొడ్డి రిజర్వా యర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రిజర్వాయర్ కింద ఉన్న 9,600 ఎకరాలకు సాగునీరు అందిస్తున్న నాగర్ దొడ్డి రిజర్వాయర్ పర్యవేక్షణ లోపం వల్ల అయిజ పర్దేపురం,తుప్పత్రాల భూములకూ నీటిని ఎక్కువ తక్కువగా వదులుతూ వృథాగా వాగులవెంట పారకుండా చూడాలన్నారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ని పూర్తిగా నింపి రైతులకు నీళ్లు అందించే విధంగా చూడాలని ఇరిగేషన్ ఈఈ మైముద్దీన్‌కి సంపత్ కుమార్ ఫోన్‌ద్వారా సమాచారం అందించారు.దీంతో ఈఈ, ఏఈ జీఈ, డీఈని రిజర్వాయర్ వద్దకు చేరు కున్నారు. వారితో రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి, ఆచారి , మూడవ వార్డు కౌన్సిలర్ గిత్తల దేవరాజు ,కాంగ్రెస్ నాయకులు రంగు శ్రీధర్‌లు అధికారులతో మాట్లాడి రాబోయే వేసవిని, ప్రస్తుత పంటలను దృష్టిలో ఉంచుకొని వృథాగా వాగుల వెంట నీళ్లవెళ్లకుండా సక్రమంగా వెళ్లేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు అవగాహన

నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10 గంటల నుంచి 12:00 గంటల వరకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాసంగి పంటల్లో కలుపు నిర్వహణ గురించి డాక్టర్ టి రాంప్రకాష్ సైంటిస్ట్ ,వీడు మేనే జ్మెంట్ రాజేం ద్రనగర్ వివరించారు. యాసంగి పంటల్లో ప్రగతిశీల రైతులు అనుభవాలపై వేణు గోపాల్‌రెడ్డి, రాజన్న సిరిసిల్ల, శ్యాం సుందర్ రెడ్డి మంచి ర్యాల వివ రిం చారు. యాసంగి పంటలలో తెగుళ్ళ,వ్యాధుల నిర్వహణపై రామ కృష్ణబాబు సైంటిస్ట్ ఎంట మాలజీ ఆన్ బాలాజికల్ కంట్రోల్లో క్రాప్ పెస్ట్ రాజేంద్రనగర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజ శేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సోదరులు పాల్గొన్నారు.